# తొలి వెలుగు

సోమవారం,
24 జనవరి 2022

www.tolivelugu.com

హైదరాబాద్ | డిజిటల్ డైలీ (వెబ్సైట్ విజిటర్స్‌కు మాత్రమే)


## ఓ మై డాగ్



హైదరాబాద్, తొలివెలుగు:మనుషులకంటే ఎక్కువగా కుక్కలకు విశ్వాసం ఉంటుందని చెప్తుంటారు. కుక్కకు ఉన్నంత విశ్వాసం కూడా లేదు అని తిడుతుంటారు. పెంపుడు కుక్కలు మనుషుల పట్ల ఎంత విశ్వాసంగా ఉంటాయో అందరికీ తెలుసు. అయితే.. నీటి ప్రవాహంలో చిక్కుకున్న ఒక చిన్న జింక పిల్లను ఓ శునకం రక్షించిన తీరు అందరినీ అబ్బురపరుస్తోంది. ఆ కుక్క చేసిన పనికి నెటిజన్లు మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నారు. ఉధృతంగా

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మైనస్ డిగ్రీల్లో.. ప్రాణదాతలు



శ్రీనగర్, తొలివెలుగు:జమ్ముకశ్మీర్ ను హిమపాతం వణికిస్తోంది. బారాముల్లా, రాంబన్ సహా అనేక జిల్లాల్లో భారీగా కురుస్తున్న మంచువర్షానికి రోడ్లపై సెంటీమీటర్ల మేర పేరుకుపోయింది. అయితే.. అత్యంత ప్రతికూల పరిస్థితుల్లోనూ ఆరోగ్యశాఖ వ్యాక్సినేషన్ ప్రక్రియను కొనసాగిస్తోంది. బారాముల్లా జిల్లాలోని నియంత్రణ రేఖసమీపంలోని గ్రామాలకు సైన్యం సాయంతో వెళు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## • కాంగ్రెస్‌లో డీఎస్..
# ఇంతకీ ఎప్పుడు?

హైదరాబాద్, తొలివెలుగు:



తెలంగాణసీనియర్ నేత డీ శ్రీనివాస్ కాంగ్రెస్‌లో చేరేఅంశంతెగటంలేదు. ఎప్పుడూ ఏదో ఒక కారణంతో చేరిక వాయిదా పడుతూ వస్తోంది. ఈ నెల 24న డీఎస్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటారని గత కొన్ని రోజులుగా జరిగిన ప్రచారానికి మరోసారి బ్రేక్ పడింది. ఈసారి కరోనా వల్ల డీఎస్ చేరిక ఆగినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఢిల్లీలో కరోనా కేసులు భారీగా నమోదవుతున్నాయి. ఏఐసీసీ కార్యాలయంలో కూడా వైరస్ వ్యాప్తి చెందినట్టు సమాచారం. దాంతో ఏఐసీసీ కీలక నేతలు కార్యాలయం వైపు రావడం లేదట. దాని కారణంగానే పార్టీలో డీఎస్ జాయినింగ్ వాయిదా పడిందని ప్రచారం జరుగుతోంది. ఆయన

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

వడ్డించేవాడు మనోడైతే ఎక్కడున్నా అన్నీ సమకూరుతాయనేది నానుడి. ఇది అన్నింటికీ వర్తిస్తుంది. నగరంలో ఫినిక్స్ భూ ఫిక్సింగ్ కూడా అంతే. ఫినిక్స్ ఇండియా కంపెనీ కోరిన భూములన్నింటనీ క్లియర్ చేసి పెడుతోంది టీఆర్ఎస్ సర్కార్. తొలివెలుగు క్రైం బ్యూరో ఇప్పటికే డజన్ ఏరియాలు బయటపెట్టింది. పద్మాలయా స్టూడియో 10 ఎకరాలు, హైటెక్ సిటీ ఐకియా పక్కన 42 ఎకరాలు, నార్సింగ్- 2 చెరువు 10 ఎకరాలు, జూబ్లీహిల్స్ లోని రోడ్డు నెంబర్ 46లో హిల్ సైడ్ స్కూల్ రెండున్నర ఎకరాలు, గచ్చిబౌలిలో 16 ఎకరాలు, కూకట్ పల్లిలో గల్ఫ్ అయిల్ కార్పొరేషన్ కు చెందిన 42 ఎకరాలు. శంషాబాద్ దగ్గర మామిడిపల్లిలో 60 ఎకరాలు.. వీటితో పాటు మరో నాలుగు ఏరియాలో మూడో కంటికి తెలియకుండా ప్రభుత్వంతో పాటు ప్రతిపక్ష నాయకులను బుట్టలో వేసుకుని క్రికెట్ మ్యాచ్ ఫిక్సింగ్ లా భూ ఫిక్సింగ్ కి పాల్పడింది ఫినిక్స్. అటు ఐఏఎస్ లను, ఐపీఎస్ లనూ తమ గుప్పిట్లో ఉంచుకొని విషయాన్ని బయటకు పొక్కనివ్వడం లేదు. కానీ.. తొలివెలుగు వారి గుట్టు రట్టు చేస్తుండటంతో ఏ ఒక్కరికీ పొసగడం లేదు. అందరి తీరు బయటి ప్రపంచానికి తెలుస్తోందని లోలోపల మదనపడుతున్నారు. తాజాగా మణికొండలో 30 ఎకరాల ప్రభుత్వ భూమిని ఫినిక్స్ చేతికి ఇవ్వబోతున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/








## మణికొండ..
# ఫినిక్స్.. అనకొండ

PHOENIX Forever

## సక్కుబాయి భూములపై ఫినిక్స్ కన్ను
## టీఆర్ఎస్ సహా అన్ని పార్టీలు ఫిక్స్

30 ఎకరాల సర్కార్ భూమి..
ఏడాదిన్నరగా నో యాక్షన్
చక్రం తిప్పుతున్న నార్నే అరవింద్,
నాగ కిశోర్
ఫినిక్స్ ఫిక్స్ అయిన ప్రతీ భూమిని..
క్లియర్ చేస్తున్న టీఆర్ఎస్ సర్కార్!
ఫినిక్స్ భూ ఫిక్సింగ్
పార్ట్-22

## రణరంగం.. నేతాజీ సాక్షిగా

కోల్ కతా, తొలివెలుగు:బెంగాల్ లో బీజేపీ, టీఎంసీ మధ్య ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో రోజూ చూస్తూనే ఉన్నాం. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయిన దగ్గర నుంచి ఇప్పటి వరకుఎక్కడో ఓచోట రెండు పార్టీల మధ్య ఘర్షణలు చెలరేగుతూనే ఉన్నాయి. తాజాగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల్లోనూ యుద్ధానికి దిగారు బీజేపీ, టీఎంసీ కార్యకర్తలు.నేతాజీ 125వ జయంతిని దేశమంతా ఘనంగా జరుపుకుంది. కానీ.. బెంగాల్‌లోని భట్పారా ప్రాంతంలో మాత్రం తీవ్ర ఉద్రిక్తతల నడుమ కొనసాగింది. నేతాజీ జయంతి నేపథ్యంలో భట్పారాలో ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. దీనికి అన్ని పార్టీలనేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. కార్యక్రమం మంచిగా కొనసాగుతుంది అనుకునేలోపు.. టీఎంసీ, బీజేపీ కార్యకర్తల మధ్య గొడవ మొదలైంది.అదికాస్తా పెద్దదై ఘర్షణకు దారితీసింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ప్రియాంకతో.. 'మాయ'మాటలు

లక్నో, తొలివెలుగు:



ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో అందరి దృష్టి యూపీపై ఉంది. ప్రధానంగా బీజేపీ, ఎస్పీ మధ్య పోటీ ఉంటుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే.. మాటల యుద్ధం మాత్రం నాలుగు ప్రధాన పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్, ఎస్పీ, బీఎస్పీ మధ్య కొనసాగుతోంది. ముఖ్యంగా ప్రియాంక గాంధీ, మాయావతిమధ్య అగ్గిరాజుకుంది. రాష్ట్రమంతా ఎన్నికల కోలాహలం నెలకొనిఉంటే మాయవతి ఎలాంటి ప్రచార ఆర్భాటం లేకుండా ఎందుకు సైలెంట్‌అయ్యారో అర్థం కావడంలేదని ప్రియాంక గాంధీ కామెంట్ చేశారు. ఈ వ్యాఖ్యలపై మాయావతిస్పందించారు.కేవలం బీజేపీయేతర ఓట్లను చీల్చడానికే తప్ప కాంగ్రెస్‌తో ఎలాంటి ప్రయోజనం లేదని చురకలంటించారు. యూపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారు. ఆ పార్టీ సీఎం అభ్యర్థి గంటల వ్యవధిలోనే తన

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## యాసిడ్ పోసి.. వివస్త్రని చేసి!

హైదరాబాద్, తొలివెలుగు:

తన భర్త తనను వివస్త్రను చేసి గదిలో బంధించాడని ఓమహిళ మీడియా సమావేశంలో చెప్పుకున్న పరిస్థితి ఈ సమాజంలో దాపురించింది. సైదాబాద్‌లో బోడపద్మ అనే మహిళ న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కి వెళ్లినా ఉపయోగం లేకపోవడంతో చివరికి మీడియా సమావేశం ఏర్పాటు చేసి తన బాధలను ప్రపం చానికి చెప్పింది. భర్త కొర్ర ధర్మానాయక్ తనను కొంతకాలంగా చిత్ర హింసలకు గురి చేస్తున్నాడని ఆమె ఆరోపించింది. అతను నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ఎస్ఈగా పనిచేస్తున్నాడని..2008లో ఇరిగేషన్ సర్కిల్ అధికారిగా పనిచేస్తున్నప్పుడు ఆదాయాన్ని మించి ఆస్తులు ఉన్నాయని ఏసీబీ దాడులు చేసికొంత ప్రాపర్టీని స్వాధీనం చేసుకుందని ఆమె తెలిపింది.అలా స్వాధీనం చేసుకున్న వాటిలో తనపేరు మీద కూడా కొన్నిఉన్నాయని చెప్పింది.వాటిని అతని బదలాయించాలని వేధింపులకు గురిచేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కేటీఆర్.. చర్చకు సిద్ధమా?
### • రఘునందన్ సవాల్..!

హైదరాబాద్, తొలివెలుగు:

జీహెచ్ఎంసీ ఎన్నికలు ముగిసిన ఏడాది లోపు లక్ష డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం మాట తప్పిందన్నారు బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు. కూకట్‌పల్లి ఇందిరానగర్, బాలానగర్ బస్తీల్లో ఆయన పర్యటించారు.అక్కడ ఉచితవైద్యశిబిరాన్ని ప్రారంభించారు. జంట నగరాల అభివృద్ధిపై తెలంగాణ సర్కార్ దృష్టి పెట్టడం లేదన్నారు. ఈ అంశంపై మంత్రి కేటీఆర్‌తో చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. ఇందిరా నగర్‌లో మూడు తరాలుగా నివసిస్తున్న వారికి సైతం ఇప్పటికీ ఇంటి నెంబర్లు కేటాయించకపోవడాన్ని తప్పుబట్టారు ఎమ్మెల్యే. కేటీఆర్ బస్తీల్లో పర్యటిస్తే అక్కడ నివసించే వారి బాధలు తెలుస్తాయని సూచించారు.ఇందిరానగర్‌కు కేటీఆర్ రావాలని..ఇక్కడి ప్రజల బాధలను తెలుసుకోవాలని అన్నారు రఘునందన్. ప్రగతి భవన్, సెక్రటేరియట్‌కు పెట్టే ఖర్చులో పదో శాతం పెట్టినా నగరంలో ఇలాంటి బస్తీలు ఉండవని చెప్పారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## • రోగం.. వేగం..
# ఇలా పట్టేయొచ్చు



ఢిల్లీ, తొలివెలుగు : ప్రపంచవ్యాప్తంగా కరోనా ఆందోళన కలిగిస్తోంది. రోజువారీ కేసుల తీరుని చూస్తే వైద్య నిపుణులు సైతం తలలు పట్టుకుంటున్నారు.మహమ్మారి ప్రజా జీవితంలో భాగం అయిన తర్వాత దీనివ్యాప్తి, కట్టడిపైపలుపరిశోధనలు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్నాయి.ముందుగా టెస్టింగ్ పరికరాలు తరువాత వ్యాక్సిన్లను కనుక్కోవడంలో తలమునకలైన పరిశోధకులు ఇప్పుడు కొత్త వేరియంట్‌ల పుట్టుకపై ముందుగానే అంచనాలు వేసేందుకు సిద్ధమవుతున్నారు. రెండేళ్లలోఈ మహమ్మారి సుమారు డజన్

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# సోషల్ 'గొంతు'.. నొక్కేస్తారా సారూ!





హైదరాబాద్, తొలివెలుగు:

ప్రశ్నిస్తే అరెస్టులు.. నిలదీస్తే బెదిరింపులు.. ఎన్నో ఏళ్లుగా తెలంగాణలో జరుగుతోంది ఇదే.మీరు చేసేది తప్పని చెప్తే చాలు గులాబీలు రగిలిపోతున్న పరిస్థితి. చాలాచోట్ల అక్రమ కేసులతో వేధిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. టీఆర్ఎస్ నేతల అరాచకాలు.. మెయిన్ స్ట్రీమ్ మీడియాలో పెద్దగా రాకపోయినా సోషల్ మీడియా మాత్రం ఎండగడుతోంది. అయితే.. సాంప్రదాయ మీడియాను తన గుప్పిట్లో పెట్టుకున్న కేసీఆర్‌కు సోషల్ మీడియా నిద్ర లేకుండా చేస్తోందని అంటున్నారు రాజకీయ పరిశీలకులు.

సోషల్ మీడియాపై కేసీఆర్‌కు ఎందుకంత కోపం?
నిజాలు బయట పెడుతున్నందుకా?
కేసీఆర్ కుటుంబం ఆస్తులు భారీగా పెరిగాయా?
ఆ విషయాల్ని బయటకు రాకుండా చేస్తున్నారా?

ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను యూట్యూబ్ ఛానల్స్, వెబ్ సైట్స్

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## నిండా ముంచిన..
# కాంచన

సిద్దిపేట, తొలివెలుగు:

సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం కుందనవానిపల్లి గ్రామంలో అధిక దిగుబడి వస్తుందని కాంచన సీడ్స్ కంపెనీ రైతులను మభ్యపెట్టి 50 ఎకరాల్లో పంట వేయించింది. తీరా పంట ఎదగకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఎకరానికి రూ. 25వేలనుంచి రూ. 30 వేల వరకు పెట్టుబడి పెట్టి నష్ట పోయామనిఆవేదనవ్యక్తంచేశారు. దాదాపు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## వెంకయ్యకు
# కరోనా

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

తొలి వెలుగు www.tolivelugu.com

సోమవారం, 24 జనవరి 2022

## లెఫ్ట్ పార్టీల లక్ష్యం ఒక్కటే

హైదరాబాద్, తొలివెలుగు:రెండోరోజు సీపీఎం జాతీయ సమావేశాలు విజయవంతంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడా వెంకట్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. టీఆర్ఎస్, బీజేపీ పార్టీలను తీవ్ర స్థాయిలో విమర్శించారు.ఏడున్నర ఏళ్లలో బీజేపీ కార్పొరేట్ సంస్థలకు పెద్దపీట వేసిందని ఆరోపించారు. ప్రశ్నిస్తే రాజద్రోహం కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. దేశంలో ప్రజా సేవకులు కనుమరుగవుతున్నారని వ్యాఖ్యానించారు. ప్రజాధనాన్ని లూటీ చేసే వాళ్లే రాజ్యాన్ని ఏలుతున్నారని అన్నారు. వామపక్షాలు బలహీన పడ్డాయి.. అందుకే దేశంలో అరాచకం పెరిగిందని చాడా వ్యాఖ్యానించారు. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## తెలంగాణ కోసం పోరాడుదాం

హైదరాబాద్, తొలివెలుగు:దేశాన్ని లూటీ చేస్తున్న కేంద్ర సర్కారును గద్దె దించాలని సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పిలుపునిచ్చారు.సీపీఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా ఆన్‌లైన్‌లో ఆయన ప్రసంగించారు.కరోనాను నియంత్రించడంలో కేంద్రం చేతులెత్తేసిందని ఆరోపించారు.దేశ ఆర్థిక రంగంలో పెద్ద సంక్షోభం వచ్చిందని అందుకే ధరలు పెరుగుతున్నాయన్నారు. అధికంగా ధరలు పెంచి పేద ప్రజలపైన భారంవేసి దేశ సంపదనులూటీ చేస్తున్నారని ఏచూరి ఆవేదన వ్యక్తం చేశారు. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఆర్ఎంపీ నిర్వాకం.. మహిళ మృతి

వికారాబాద్, తొలివెలుగు:వికారాబాద్ జిల్లా పరిగిలో దారుణం చోటు చేసుకుంది. క్లినిక్ ఫస్టేడ్ సెంటర్‌లో వైద్యం వికటించి ఓ మహిళ మృతిచెందింది.శనివారం రాత్రి వైద్యం కోసం తస్లిఅనే మహిళ క్లినిక్‌కి వచ్చింది. అయితే..ఆర్ఎంపీ డాక్టర్ నర్సింహారెడ్డి వైద్యం చేయగా మహిళ తస్లి మృతి చెందింది.మృతురాలి వయసు38 సంవ త్సరాలు కాగా వైద్యుడి ఇంటిని మృతురాలుబంధువులుచుట్టుముట్టి ఆందోళనకు దిగారు. తమకు న్యాయం కావాలి అంటూ ఆందోళనకు దిగారు. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## నాటికీ నేటికి ఆయనే నేతాజీ

ఢిల్లీ, తొలివెలుగు:నేటి యువతకు నేతాజీ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్. భారత స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ 125వ జయంతిని పురస్కరించుకుని పార్లమెంట్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా దేశంకోసంనేతాజీ చేసిన త్యాగాలను, సేవలను స్మరించుకున్నారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో చంద్రబోస్ పాత్ర ప్రత్యేకం,చిరస్మరణీయమన్నారు. ఇండియన్ నేషనల్ ఆర్మీని స్థాపించి ఆంగ్లేయులతో తలపడిన గొప్పచరిత్ర నేతాజీ సొంతమన్న ఆయన..ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ దేశ రక్షణ కోసం దేనికవే ఆర్మీనితయారుచేసుకునినేతాజీ బాటలో పయనిస్తు న్నాయని చెప్పారు. బోస్ దేశప్రజలకుస్వేచ్ఛా,స్వాతంత్ర్యాలు కలగాలని ఎంతగానో కృషి చేసినగొప్ప నేత అని.. ఆవేశం, ఆలోచన కలగలిసిన ఆయన ప్రతి మాటా ఓ తూటాలా ఉండేదన్నారు సంజయ్. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## తిరుపతికి జ్వరం.. చర్యలు శూన్యం

తిరుపతి, తొలివెలుగు:ఓవైపు తిరుపతిలో విష జ్వారాలు విజృంభిస్తుంటే.. మరోవైపు నర్సులు ఆందోళన బాటపట్టడం బాధాకరమని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. రుయా ఆస్పత్రిలో తొలగించిన నర్సులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తిరుపతి నగరాన్ని విష జ్వారాలు కమ్మేస్తున్ననేపథ్యంలో నర్సుల సేవలుఅనివార్యంఅని ప్రభుత్వం గుర్తు పెట్టుకోవాలని అన్నారు. విషజ్వరాల కట్టడికి ప్రభుత్వం పగడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికార యంత్రాంగం వెంటనే స్పందించి 50 డివిజన్ లలోని అన్ని వర్గాల ప్రజలకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసిరక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయాలన్నారు నవీన్ కుమార్ రెడ్డి. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కరోనా కలకలం

ఢిల్లీ, తొలివెలుగు:భారత్‌లో కరోనా ఉధృతి కొనసాగుతోంది. గత కొన్ని రోజులుగా మూడు లక్షలకు పైగా కేసులు నమోదవుతున్నాయి. కొత్తగా 3,33,533 మంది దేశవ్యాప్తంగా కరోనా బారి పడ్డారు. దీంతో మొత్తం కేసుల సంఖ్య 3,92,37,264కి చేరింది. మహమ్మారి కారణంగా కొత్తగా 525 మంది మరణించారు.ఇప్పటివరకు కరోనాకు మొత్తం4,89,409మంది బలయ్యారు.తాజాగా 2,59,168 మంది బాధితులు కోలుకోగా దేశంలో ఇంకా 21,87,205 యాక్టివ్ కేసులు ఉన్నాయి. రోజువారీ పాజిటివిటీ రేటు 17.782 శాతం ఉన్నట్లు వెల్లడించింది. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఏపీలో కరోనా కల్లోలం!

ఏపీలో కరోనా కోరలు చాస్తోంది. నమోదవుతున్న రోజువారీ కేసులు అధికారులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్తగా 14,440 కేసులు నమోదయ్యాయి.దీంతోరాష్ట్రంలో మొత్తంకేసులసంఖ్య 21,80,634కి చేరింది.అటు,మహమ్మారి దాటికితాజాగా నలుగురు మృతి చెందారు. ఇప్పటి వరకూ 14,542 మందిని కరోనా మింగేసింది. కొత్తగా 3,969 మంది కరోనా నుంచి కోలుకోగా ఇప్పటివరకు 20,79,587 మంది డిశ్చార్జ్ అయ్యారు.ఇంకా 83,610 మంది చికిత్స పొందుతున్నారు. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## అఖండకు పోలీసుల ఫిదా

హైదరాబాద్, తొలివెలుగు:బాలకృష్ణ హీరోగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం అఖండ. ఈ చిత్రం సూపర్ డూపర్ హిట్ సాధించింది. అయితే.. అఖండ టీంకు ధన్యవాదాలు తెలుపుతూ హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ పోలీసులు ట్వీట్ చేశారు. అంతేకాకుండా సినిమాకు సంబంధించిన వీడియోని కూడా పోస్ట్ చేశారు. సినిమాలోని కారు సీన్‌లో సీట్ బెల్ట్ పెట్టుకోమని చెప్పిన వీడియో అది. దీన్ని పోస్ట్ చేసిన హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ పోలీసులు ఎంత దూరమైనా, ఎవరి కారు అయినా సరే ఎల్లప్పుడూ సీట్ బెల్ట్ ధరించండి అంటూ పేర్కొన్నారు. ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.







# అంతా రహస్యం.. అధ్యక్ష నివాసం

**ఇంద్ర భవనాన్ని తలపించే ప్యాలెస్!**

**అత్యాధునిక హంగులతో గదులు**

**మళ్లీ తెరపైకి పుతిన్ భవనం**

**సోషల్ మీడియాలో ఫోటోలు హల్ చల్**

మాస్కో, తొలివెలుగు:

సరిగ్గా ఏడాది క్రితం రష్యా అధ్యక్షుడు పుతిన్ కట్టించుకున్న రహస్య భవనం అంటూ సోషల్ మీడియాలో ఒక వీడియో హల్ చల్ చేసింది.దీన్ని అప్లోడ్ చేయించిన అలెక్సీ నవాల్నీ ఇప్పుడు ఆ భవనానికి సంబంధించిన ఫోటోలను విడుదల చేశారు.479ఫోటోలనునవాల్నీ ఫౌండేషన్ సోషల్ మీడియాలో అప్లోడ్ చేసింది. దీంతో పుతిన్ రహస్య భవనం మరోసారి వార్తల్లోకెక్కింది. నల్ల సముద్రం ఒడ్డున పుతిన్‌కు ఒక రహస్య భవనం ఉందనే కథనాలు ఇప్పటివి కాదు. 2010నుంచే దీనిపై వార్తలు వస్తున్నాయి. 2012లో బీబీసీ కూడా ఈ భవనం గురించి ఒక వార్తను రాసుకొచ్చింది. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఎన్డీఆర్ఎఫ్ ట్విట్టర్ హ్యాక్

ఢిల్లీ,తొలివెలుగు:హ్యాకర్ల ఆగడాలకుఅడ్డూఅదుపు లేకుండా పోతోంది. వరుసగా ప్రభుత్వ శాఖలు, పెద్దల ఖాతాలనే టార్గెట్ చేస్తూ సవాల్ విసురుతున్నారు. తాజాగా ఎన్డీఆర్ఎఫ్ ట్విట్టర్ ఖాతా హ్యాక్ అయింది. వెంటనే అప్రమత్తం అయిన అధికారులు దాన్ని మళ్లీ పునరుద్ధరించారు. కొన్ని గుర్తు తెలియని మెసెజ్ లు పోస్ట్ చేశారని అధికారులు తెలిపారు. త్వరగానే మళ్లీ పునరుద్ధరించామని అన్నారు. వరుసగా ప్రభుత్వ ఖాతాలు హ్యాకింగ్‌కి గురి కావడం సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. వారం రోజుల క్రితం కేంద్ర సమాచార, ప్రచార శాఖ అధికారిక ట్విట్టర్ ఖాతా కూడా హ్యాక్ అయింది. గత డిసెంబర్ 12న ప్రధాని మోడీ వ్యక్తిగత ట్విట్టర్ ఖాతాను కూడా హ్యాక్ చేశారు దుండగులు. అప్పుడు బిట్ కాయిన్లను లీగల్ చేశామంటూ హ్యాకర్స్ మోడీ అకౌంట్ నుంచి ట్వీట్ చేశారు. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కింగ్ ఆఫ్ ట్యాబ్లెట్స్!

ఢిల్లీ, తొలివెలుగు:కరోనా మహమ్మారి మన జీవితంలో ఓ భాగం అయిపోయింది. ఉదయం నిద్రలేచిన దగ్గర నుంచి పడుకునే వరకు కరోనా పేరుపలకకుండా ఉండేవారుఎవరూఉండరుఅంటే అతిశయోక్తి కాదు. అయితే.. మహమ్మారి ఈ స్థాయిలో పాపులర్ అవుతూ డోలో-650 మాత్రలను కూడా పాపులర్ చేసింది. కరోనా ప్రధాన లక్షణంతేలికపాటి జ్వరంకావడంతో డాక్టర్లువీటిని వాడమని చెబుతారు. పెద్దగా చదువుకోని వారు కూడా జ్వరం వస్తే డోలో-650 వేసుకోవాలనుకునే విధంగా అందరి నోట్లో నానుతోంది. కరోనా **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ప్రధాని పెళ్లి వాయిదా

విల్లింగ్ టన్, తొలివెలుగు:కరోనా నిబంధనలకు లోబడి న్యూజిలాండ్ ప్రధాని జసిండా ఆర్డెర్న్ తన వివాహ వేడుకను రెండోసారి వాయిదా వేసుకుంటున్నట్టు ప్రకటించారు. ఆమె ప్రకటనపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. దేశ ప్రధానిగా పగడ్బందీగా భద్రతను ఏర్పాటు చేసుకొని మ్యారేజ్ ఫంక్షన్ జరుపుకోవచ్చు కానీ.. తనను చూసి మరికొంత మంది ప్రభావితంఅవ్వాలిఅనుకున్నారట. కరోనా విషయంలో తానేమి అతీతం కాదని మహమ్మారి ముందు ఎవరైనా ఒకటే అనివిలేకర్లతో ఆమె చెప్పారు. వైరస్ కారణంగా తమ పనులను రద్దు చేసుకున్నవారిలో తానూ చేరాననిచెప్పుకొచ్చారు.పెళ్లి వాయిదాపై ఎలా ఫీలవుతున్నారని అడిగిన ఓ విలేకరి ప్రశ్నకు జీవితం అంటే అలానే ఉంటుందని సమాధానం ఇచ్చారు. జసిండా ఆర్డెర్న్.. క్లార్క్ గేఫోర్డ్ అనేవ్యక్తితోగత కొంతకాలంగా కలిసిఉంటున్నారు. 2019లోనే **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## దటీజ్ ట్రంప్



వాషింగ్టన్, తొలివెలుగు:డొనాల్డ్ ట్రంప్.. అమెరికాకి ఒక అధ్యక్షుడిగా కంటే వివాదాలకు నిలయంగా బాగా గుర్తింపు తెచ్చుకున్నారు. అమెరికా అధ్యక్షుడు అంటే ఆ ఒక్కదేశానికే కాదు.ప్రపంచాన్ని దిశానిర్దేశం చేసేలా ఉండాలి. కానీ.. వివాదాలను ఎలా రాజేయాలని అనే విషయంలో మాత్రం ఆయన ప్రపంచానికి నేర్పించారు. అబద్ధాలు చెప్పడంలో మార్గదర్శిగా నిలిచారు. ఎలా అయినా మరోసారి అధ్యక్ష పీఠం మీద కూర్చోవడానికి ఆయన చేసిన మరో ప్రయత్నం తాజాగా బయటపడింది. గడిచిన ఎన్నికల ఫలితాలు విడుదలైన తరువాత ట్రంప్ మద్దతుదారులు జనవరి 6న కేపిటల్ హిల్ భవనంపై దాడి చేసిన విషయం వివాదాస్పదంఅయింది. దీనిపై విచారణ జరుపుతున్న **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ● ఆపార్టీలో.. ఆకాశమంత మనిషి

లక్నో,తొలివెలుగు:యూపీని కైవసం చేసుకునేందుకు ఏ అవకాశాన్నీ వదలడం లేదు సమాజ్ వాదీ పార్టీ. గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతోంది.అధికార పార్టీ నుంచి వలసలను ప్రోత్సహిస్తోంది.ఇప్పటికే బీజేపీనుంచిచాలామంది ఎస్పీగూటికిచేరారు. తాజాగాదేశంలోనే అత్యంత ఎత్తైనవ్యక్తిగారికార్డ్ సృష్టించిన ధర్మేంద్ర ప్రతాప్‌సింగ్ కూడాఅఖిలేష్ పార్టీలో చేరారు. ఈ విషయాన్ని ప్రకటిస్తూ ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది ఎస్పీ. భారతదేశంలోని అత్యంత ఎత్తైన వ్యక్తిగా ధర్మేంద్రకు రికార్డ్ ఉంది. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## సచిన్ ఫ్యాన్‌పై ఖాకీ బ్యాటింగ్

పాట్నా, తొలివెలుగు:మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ వీరాభిమాని సుధీర్ కుమార్ చౌదరికి ఊహించని పరిస్థితి ఎదురైంది.తన సోదరుడి కోసం పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన అతడిపై ఓ పోలీస్ అధికారి దాడికి పాల్పడ్డాడు. ఒకప్పుడు సెలబ్రిటీ హోదాలో తాను ప్రారంభించిన పోలీస్ స్టేషన్ లోనే ఇప్పుడు తనపై దాడి జరిగిందని సుధీర్ వాపోయాడు.బీహార్‌లోని ముజఫర్ పూర్ పోలీస్‌స్టేషన్‌లోఈఘటన జరిగింది. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## బవా.. అండర్-19లో హవా

కంపాలా, తొలివెలుగు:

అండర్-19 ప్రపంచకప్‌లో టీమిండియా కుర్రాళ్లు చెలరేగిపోతున్నారు.ఉగాండాతో జరిగిన చివరి లీగ్ మ్యాచ్ లో 326 పరుగుల తేడాతో ఘన విజయం సాధించారు. ఈ మ్యాచ్‌లో రాజ్ బవా ఓ అరుదైన రికార్డుని సొంతంచేసు కున్నాడు. అండర్-19 ప్రపంచకప్ లో అత్యధిక స్కోర్ చేసిన తొలి భారత ఆటగాడిగా నిలిచాడు. 162 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచిన బవా.. ఇప్పటి వరకు ఉన్న శిఖర్ ధావన్(155) రికార్డును అధిగమించాడు. **పూర్తి కథనం..** https://tolivelugu.com/



# ఆరని అగ్ని జ్వాల.. నేషనల్ హీరోకు నివాళి








**కాశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా..**

**నేతాజీకి దేశం ఘన నివాళులు**

ఢిల్లీ, తొలివెలుగు:

యావత్ ప్రపంచానికి స్ఫూర్తినిచ్చిన దార్శనికుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు దేశ ప్రజలు ఘన నివాళులుఅర్పించారు.బోస్125వ జయంతి సందర్భంగా రాష్ట్రపతి భవన్ లో ప్రెసిడెంట్ రామ్‌నాథ్‌కోవింద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వేచ్ఛా భారత్ కోసం ఆయన తీసుకున్న సాహసోపేతమైన చర్యలు ఆదర్శమన్నారు. నేతాజీ ఆశయాలు, త్యాగాలు ప్రతీ భారతీయుడికి ఎప్పటికీ స్ఫూర్తినిస్తాయని చెప్పారు రామ్‌నాథ్. సుభాష్ చంద్ర బోస్ జయంతిని 'పరాక్రమ్ దివస్' గా జరుపుకోవాలని తమ ప్రభుత్వం నిర్ణయించినట్టు ప్రకటించారు ప్రధాని మోడీ. బోస్ 125వజయంతిసందర్భంగా ట్విట్టర్‌లో స్పందించారు మోడీ. 'ఎప్పటికీ గుర్తుండిపోయేలా దేశానికి నేతాజీ చేసిన గొప్ప సేవలకు ప్రతీ భారతీయుడు గర్వపడాలి' అని అన్నారు ప్రధాని. దేశం నేతాజీని, ఆయన మాటలను ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని ట్వీట్ చేశారు కాంగ్రెస్ అగ్రనేతరాహుల్ గాంధీ.బోస్ స్వరం భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్యపు పునాదులను కదిలించిందని కాంగ్రెస్ అధికారిక ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేసింది. నేతాజీ జయంతి సందర్భంగా ఆయనకు మనస్ఫూర్తిగా నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపింది. మరో ట్వీట్‌లో నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమించినప్పుడు మన రైతులు తమ హక్కుల కోసం పోరాడుతూ నేతాజీ మార్గాన్ని అనుసరించారని పేర్కొందికాంగ్రెస్. **పూర్తి కథనం..** https://tolivelugu.com/